

నేటి దినపత్రిక


# సూర్య

www.suryaa.com

17 వ వసంతంలోకి






మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

గురువారం 30 మే 2024 పేజీలు 8


## బడిబాట కార్యక్రమానికి...

# సన్నద్ధం కావాలి

- అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు త్వరితగతిన పూర్తి చేయాలి.
- పాఠశాలలు తెరిచే నాటికి యూనిఫామ్ సిద్ధం చేయాలి.
- నాణ్యమైన గుణాత్మక . విద్య ప్రతి విద్యార్థికి అందించడమే లక్ష్యం.
- పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ జిల్లాలకు సరఫరా అయిన స్థితి.
- హైదరాబాదు నుండి విద్యాశాఖ విధివిధానాలపై జిల్లా కలెక్టర్లతో సెల్ కాన్ఫరెన్స్ నిర్వహణ.
- విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి బుర్ర వెంకటేష్ గౌడ్.



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; బుధవారం విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాలోని జిల్లా కలెక్టర్లతో సెల్ కాన్ఫరెన్స్ నిర్వహించి ఈ విద్యా సంవత్సరంలో విద్యా ప్రమాణాలు అమలు, అమ్మ ఆదర్శ పాఠశాలల మరమ్మతుల పనుల పురోగతి, పాఠశాల తెరిసేలోపు విద్యార్థులకు నాణ్యమైన ఏకరూప దుస్తులు తయారు చేసి అందివ్వటం, బడిబాట కార్యక్రమం నిర్వహణ, సంబంధిత విషయాలపై విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం గౌడ్ పలు జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన గుణాత్మక విద్యను అందించాలని లక్ష్యంతో అధికారులు సంసిద్ధంగా ఉండాలని ప్రతి విద్యార్థి పాఠశాలల్లో ఉండాలి, వారికి విద్య అందాలి, అనే దృఢ సంకల్పంతో అంకుటిత దీక్షతో పనిచేయాలని చెప్పారు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, సరఫరా విధానాన్ని విద్యాశాఖ అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఏకరూప దుస్తులు త్వరితగతిన మహిళా సంఘాల ద్వారా కుట్టించి నిర్దేశిత గడువు తేదీలోగా సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల మరమ్మత్తుల పనులు జిల్లాల వారీగా పురోగతిని అడిగి తెలుసుకున్నారు.

వివరాలు 2లో

## జొన్నల కొనుగోలు కేంద్రం

# పరిశీలించిన కలెక్టర్

### రైతులకు ఇబ్బందులు కలిగించొద్దని సూచన





వివరాలు 8లో

## గడువులోగా అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





## జీలుగు విత్తనాల కోసం

# రోడ్ ఎక్కిన రైతన్న...





తూప్రాన్, మేజర్ న్యూస్ : తూప్రాన్ లో జీలుగు విత్తనాల కోసం రైతన్నలు రోడ్డెక్కారు. ఏకంగా బస్సుల ను ఆపి రాస్తారోకో చేసి నిరసన తెలిపారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సకాలంలో విత్తనాలు సరఫరా చేయాల్సింది పోయి గంటలకొద్దీ క్యూ లైన్ లో నిలబడి సొమ్మసిలిపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకింత తూప్రాన్ లోని రైతు ఆగ్రో సెంటర్ రెడ్డి ఫర్టిలైజర్ ముందు రైతులు జీలుగు విత్తనాల కోసం పడి కాపులుకాశారు. ఒకేసారి షాపు తీయకముందే వందలాదిమంది రైతులు చేరుకొని తమకు ముందు అంటే తమకు ఇవ్వాలని ఆందోళన చేశారు. వ్యవసాయ అధికారి గాని సంబంధిత అధికారులు స్పందించకపోవడంతో రైతులు రోడ్డుపై చేరుకొని రాస్తారోకో నిర్వహించారు. ఈ ఆందోళనతో రైతన్నలను ఆదుకోవాలని కోరారు. ఆధార్ కార్డుతో పాటు పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ ప్రతులను అందజేసినప్పటికీ ఒకేసారి వందలాది మంది రైతులు రావడంతో దుకాణ యజమాని చేతులెత్తేశారు. కాగా పరిస్థితి చక్కదిద్ది ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడం తో రైతులు తమ చెప్పులు క్యూ లైన్ లో బెట్టి ఒకరి తర్వాత ఒకరికి జీలుగు విత్తనాలు తీసుకొని వెళ్ళారు. అయితే నిరసన తెలిపిన సమయంలో వర్షాకాలం ఆరంభమై అయినప్పటికీ జీలుగు విత్తనాలు పంపిణీలో ఆలస్యం జరిగినందున రైతులు ఆందోళన దిగారు. అంతేకాకుండా నాటు వేసే ముందు తర్వాత ఎరువుల కొరత ఏర్పడకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# అధికృత డీలర్ల వద్దే విత్తనాలు కొనుగోలు చేయాలి

## – ఏవో వెంకటేశం



ఝరాసంగం,మేజర్ న్యూస్: అధికృత డీలర్ల వద్దనే విత్తనాలను కొనుగోలు చేయాలని మండల వ్యవసాయ అధికారి వెంకటేశం సూచించారు. బుధవారం మండల పరిధిలోని కమల్ పల్లి, గినియార్ పల్లి,సంగం కె, చిల్కేపల్లి, జునేగావ్ గ్రామాలలో విత్తనాల కొనుగోలు విషయంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకటేశం మాట్లాడుతూ లూజుగా ఉన్న సంచులలో విత్తనాలను కొనుగోలు చేయరాదని అన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణం నుంచి రసీదులో తప్పనిసరిగా తీసుకోవాలని, విత్తన ప్యాకెట్, బిల్లును పంటకాలం పూర్తయ్యే వరకు భద్రంగా దాచుకోవాలని అన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన అధికృత డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని ఆయన సూచించారు. ఎవరైనా నకిలీ విత్తనాలు మరియు లూజ్ విత్తనాలు అమ్మినచో వ్యవసాయ శాఖ అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. అనంతరం మండలంలోని పలు విత్తన దుకాణాలను తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా డీలర్లు నియమ నిబంధనలు పాటించాలని లేనిచో చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. విత్తనాలు, ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే అమ్మాలన్నారు. అదే విధంగా రైతు వారిగా అమ్మిన విత్తనాల వివరాలను నమోదు చేయాలన్నారు. ఎప్పటికప్పుడు స్టాక్ వివరాలు రిజిస్టర్ లో నమోదు చేయాలి అని మండల వ్యవసాయ అధికారి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు సుకుమార్ హరికృష్ణ, జ్ఞానం, రేణుక,భారతి, రైతులు దానప్ప, కర్ణాకర్, అంజయ్య, దత్తు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పనులు సక్రమంగా చేపట్టాలి : ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా..



పెద్ద శంకరంపేట్... మేజర్ న్యూస్ : గ్రామాలలో ఉపాధి హామీ పనులు సక్రమంగా చేపట్టాలని మండల ఎంపీడీవో రఫిక్ ఉ న్నిసా పేర్కొన్నారు.. బుధవారం పేటలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఉపాధి హామీ సిబ్బందితో ఆమె మాట్లాడారు,. గ్రామాలలో నర్సరీలలో మొక్కలను జాగ్రత్తగా పెంచాలని సూచించారు.. హరితహారం సమయంలో వచ్చే సందర్భంగా మొక్కలను బాగా చూసుకోవాలని ఆమె సూచించారు.. ఈ కార్యక్రమంలో ఈజిఎస్ ఏపీవో నవదుద్దీన్.. టి ఏ లు సుభాష్. జ్యోతి స్వాతి వినోద స్వప్న మానస ఫీల్డ్ అసిస్టెంట్లు. తదితరులు పాల్గొన్నారు

# కేబినెట్‌లో ఖేడ్ ఎమ్మెల్యే కు చోటు ఇవ్వాలి



నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం లో జిల్లా కాంగ్రెస్ పార్టీ యూవ నాయకుడు భూరే లక్ష్మణ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం త్వరలో కేబినెట్ విస్తరణ చేయనుంది కావున,ఈ కేబినెట్ విస్తరణ లో మాన నారాయణ్ ఖేడ్ ఎమ్మెల్యే డా: పట్లోల్ల సంజీవ్ రెడ్డి గారికి కేబినెట్ లో చోటు కల్పించలని కోరారు, నారాయణఖేడ్ కు ఇప్పటివరకు ఓ మంత్రి పదవి కూడా నోచుకోలేని ఏకైక నియోజకవర్గం ఉంది అంటే అది నారాయణఖేడ్ మాత్రమే ఇప్పటి అయిన నారాయణఖేడ్ నియోజకవర్గానికి ఓ మంత్రి పదవి ఇచ్చి నారాయణ్ ఖేడ్ నియోజక వర్గ ప్రజల చిరకాల వాంఛను తిరుస్తారని ప్రభుత్వానికి,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి విజ్ఞప్తి చేస్తున్నాము అని కాంగ్రెస్ పార్టీ యూవ నాయకుడు భూరే లక్ష్మణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభిమానులు యమ్ భాస్కర్, పి వెంకటేష్, యమ్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ ఆలయంలో చోరీ.

రాయపోల్, మేజర్ న్యూస్: రాయపోల్ మండలం రాంసాగర్ గ్రామంలోని పెద్దమ్మ ఆలయంలో మంగళవారం రాత్రి చోరీ జరిగినట్లు ఎస్సై రఘుపతి తెలిపారు. ఆలయం గేటు తాళాలు తొలగించి అమ్మవారి ముక్కుపుడక మైక్ సెట్ ఉండి నుండి సుమారు పదివేల నగదు చోరీ జరిగింది తెలిపారు. బుధవారం ఉదయం ఆలయానికి వెళ్లిన గ్రామస్తులు చోరీ జరిగినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించగా ఆలయంలో క్లూస్ టీం తో విచారణ జరుపుతున్నట్లు ఎస్ఐ రఘుపతి తెలిపార్కు.



# బడిబాట కార్యక్రమానికి...

# సన్నద్ధం కావాలి

మొదటిపేజీ తరువాయి...

బడిబాట కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించడానికి మూడు కేటగిరీలు వారీగా విద్యార్థిని విద్యార్థులను గుర్తించాలని బడులు తెరిచే సమయానికి అంతా సిద్ధం చేసుకోవాలని పలు సూచన చేశారు. విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ఏర్పాటు చేసిన సెల్ కాన్ఫరెన్స్‌మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏకరూపు దుస్తుల విషయంలో జిల్లాకు ఇచ్చిన 78,000 లక్ష్యంగా మహిళ స్వశక్తి సంఘాల 900 టైలర్స్ కుట్టు పని నడుస్తుందాన్నారు. మహిళా సంఘాలు 900 మంది దర్జీలను ఏర్పాటు చేసుకుని ప్రతిరోజు 9000 యూనిఫార్మ్ కుట్టే విధంగా చర్యలు చేపట్టాలని సమయం దగ్గర పడుతున్నందున త్వరితగతిన యూనిఫార్మ్ అందివ్వాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిని కలెక్టర్ ఆదేశించారు. త్వరలో లక్ష్యాన్ని పూర్తి ఛేదించాలన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాలల పురోగతి పనులను క్షేత్రస్థాయిలో జిల్లా పాలన యంత్రాంగం సందర్శించి పూర్తయ్యేలా చర్యలు చేపట్టామని పంచాయతీ సెక్రటరీలు మండల విద్యాశాఖ అధికారుల సమన్వయ సమావేశం ఈనెల 31వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఆ సమావేశంలో ఈ విద్యా సంవత్సరం చేపట్టబోయే విధివిధానాలపై చర్చించి బడిబాట కార్యక్రమం నిర్వహణపై పలు సూచనలు సలహాలు అందించడం జరుగుతుందని చెప్పారు. విద్యా విధానాలను ప్రతిరోజు చేపట్టబోయే కార్యక్రమాలను వాట్సాప్ గ్రూప్ లో పొందుపరచాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గడువులోగా అమ్మ ఆదర్శ

## పాఠశాలల పనులు పూర్తి చేయాలి



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; స్థానిక పాపన్నపేట్ మండలం లోని పొడిచినపల్లి, ఎల్లాపూర్ ప్రభుత్వ పాఠశాలలను కలెక్టర్ క్షేత్ర స్థాయిలో ఆకస్మికంగా సందర్శించి అమ్మా ఆదర్శ కమిటీల ద్వారా గుర్తించి జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించి నాణ్యతతో నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించరు.అమ్మ ఆదర్శ పాఠశాల కింద ఆయా స్కూళ్లలో మరమ్మతు పనులు పక్కా ప్రణాళికతో పూర్తి చేయాలన్నారు. స్కూళ్ళలో నీటి సరఫరా, విద్యుత్ పరికరాల ఏర్పాటు, మరుగుదోడ్ల మరమ్మతు, నీటి సదుపాయం, పాఠశాలల ఆవరణలో మరమ్మతు తదితర పనులపై ఆయా మండలాలు మున్సిపల్ పరిధిలో ఎన్ని స్కూళ్ళలో పనులు మొదలు పెట్టారు? ఎన్ని పూర్తి అయ్యాయో చర్చించారు. పనులు నాణ్యతతో చేయించాలని, ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనులు గడువులోగా పూర్తి చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. పాపాన్నపేట్ తహసిల్దార్ లక్ష్మణ్ బాబు ,నాగరాజు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వక్ఫ్ బోర్డుకు న్యాయపరమైన అధికారాలు కల్పించాలి




## ఆల్ ఇండియా ముస్లిం మైనారిటీ ఆర్గనైజేషన్ డిమాండ్

హిమాయత్‌నగర్, మేజర్ న్యూస్ : వక్ఫ్‌లో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారంతోపాటు న్యాయపరమైన అధికారాలు కల్పించాలని ఆల్ ఇండియా ముస్లిం మైనారిటీ ఆర్గనైజేషన్ చైర్మన్ సయ్యద్ ముఖ్తార్ హుస్సేన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం హైదర్ గూడ ఎన్ఎస్ఎస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీ ఎండీ అజీజ్ పాషా, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఎం.ఎ.సిద్ధిఖీతో కలిసి ఆయన మాట్లాడుతూ జంట నగరాలు, జిల్లాల్లోని స్మశాన వాటికలు దాదాపు కనుమరుగయ్యే ప్రమాదం ఏర్పడిందని అన్నారు. 20 కి.మీ దూరంలో ఉన్న హైవేల వెంబడి 100 ఎకరాల వక్ఫ్ భూమిని కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. పట్టణ ప్రాంతాలు, అన్ని జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో ఇళ్లు లేని పేద ముస్లింలకు 100 చదరపు గజాల వక్ఫ్ భూమి కేటాయించాలని కోరారు. మొత్తం వక్ఫ్ భూమిని భూ కబ్జాదారులు, ఆక్రమణదారులు మాత్రమే వినియోగిస్తున్నారని అన్నారు. మైనారిటీ శాఖలన్నీ నిపుణులైన సిబ్బంది కొరతను ఎదుర్కొంటున్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మైనారిటీ డిక్లరేషన్‌ను అమలు చేసి వక్ఫ్ బోర్డుకు న్యాయపరమైన అధికారాలు ఇవ్వాలన్నారు. అలాగే చాలా కాలంగా కబ్జాలో ఉన్న వక్ఫ్ ఆస్తులను భూ కబ్జాదారుల నుంచి స్వాధీనం చేసుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన రూ. 5 లక్షల కోట్ల విలువైన వక్ఫ్ బోర్డు ఆస్తులను పరిరక్షించాలన్నారు. తెలంగాణ వక్ఫ్ బోర్డుకు న్యాయపరమైన అధికారాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. కమిషనరేట్ ఏర్పాటు, పర్మినెంట్ సిఇఓ మైనారిటీల సంక్షేమంలో అవసరమైన ఉత్తర్వులు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎస్.కె.రబ్బానీ, ఎండీ.దస్తగిరి, ఎండి.ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే తొలిసారి పోలియో బాధితుడికి కామినేని ఆస్పత్రిలో గుండెమార్పిడి

హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: భారతదేశం లోనే తొలిసారిగా ఒక పోలియో బాధితుడికి ఎల్బీనగర్ కామినేని ఆస్పత్రి వైద్యులు విజయవంతంగా గుండెమార్పిడి శస్త్రచికిత్స చేశారు. ఖమ్మం జిల్లాకు చెందిన 45 ఏళ్ల భాస్కర్ వృత్తిరీత్యా టైలర్. అతడు తీవ్రమైన గుండెవ్యాధి తో బాధపడుతున్నాడు. గత మూడేళ్లుగా అతడి పాక్షిక పోలియో కారణంగా పరిస్థితి మరింత విషమించింది. దాంతో హైదరాబాద్ లోని ఎల్బీనగర్ కామినేని ఆస్పత్రికి రాగా..ఇక్కడి గుండెమార్పిడి విభాగాధిపతి, కన్సల్టెంట్ కార్డియో థొరాసిక్ సర్జన్ డాక్టర్ విశాల్ వి. ఖంటే, కన్సల్టెంట్ హార్ట్ ట్రాన్స్‌ప్లాంట్, కార్డియో థొరాసిక్ సర్జన్ డాక్టర్ రాజేశ్ దేశ్‌ముఖ్ తదితరులతో కూడిన బృందం ఈ అసాధారణ శస్త్రచికిత్సను విజయవంతం చేసింది. ఆస్పత్రిలో ఉన్న అత్యాధునిక వైద్య సదుపాయాల సామర్థ్యాన్ని ఇది నిరూపించింది. భాస్కర్ గుండె సమస్య వల్ల గుండె సరిగా కొట్టుకోకపోవడం, రక్తసరఫరా తగినంతగా లేకపోవడంతో పలురకాల ఆరోగ్య సమస్యలు తలెత్తాయి. దాంతో అతడికి తప్పనిసరిగా గుండెమార్పిడి చేయాల్సి వచ్చింది. ఇందుకు దాదాపు ఐదు గంటలకు పైగా సమయం పట్టింది. బ్రెయిన్ డెడ్ అయిన ఒక వ్యక్తి గుండెను దానం చేసేందుకు ఆయన కుటుంబసభ్యులు ముందుకు రాగా,భాస్కర్ పాత గుండెను తీయడం, కొత్తదాన్ని అమర్చడం, దానికి రక్తనాళాలు, ఇతర నరాలను అత్యంత కచ్చితత్వంతో అనుసంధానించడం ఇదంతా చాలా సంక్లిష్టమైన ప్రక్రియ. ఈ అసాధారణ శాస్త్రచికిత్స గురించి డాక్టర్ విశాల్ వి. ఖంటే మాట్లాడుతూ,"శస్త్రచికిత్స విజయవంతం కావడంతో భాస్కర్ వేగంగా కోలుకుంటున్నాడు. అతడి రోజువారీ కార్యకలాపాలు క్రమంగా చేసుకోగలుగుతున్నాడు. గతంలో తీవ్రమైన అలసట కారణంగా మంచానికే పరిమితమైన అతడు ఇప్పుడు తగిన దూరాలు నడవగలుగుతున్నాడు. సాధారణ జీవితంలోకి తిరిగి అడుగు పెడతాడు. అయితే, శస్త్రచికిత్స అనంతరం భాస్కర్‌ను నిశితంగా పరిశీలించాల్సి




ఉంటుంది,కొత్త గుండెను శరీరం తిరస్కరించకుం డా ఉండేందుకు మందులు వాడుతుండాలి. అతడి పరిస్థితిని మా బృందం నిరంతరం పరిశీలిస్తోందని చెప్పారు. ఈ సందర్భంగా కామినేని ఆస్పత్రుల సీఓఓ డాక్టర్ గాయత్రీ కామినేని మాట్లాడుతూ, "ఇప్పటివరకు కిడ్నీ, కాలేయ మార్పిడి శస్త్రచికిత్సలకు పెట్టింది పేరైన కామినేని ఆస్పత్రిలో ఇప్పుడు విజయవంతంగా గుండె మార్పిడి శస్త్రచికిత్సలు కూడా చేయడం ఎంతో గర్వంగా, ఆనందంగా ఉంది. ఈ శస్త్రచికిత్స విజయం మా ఆస్పత్రి వైద్య సామర్థ్యాలను సగర్వంగా ప్రదర్శిస్తుంది. ఈ శస్త్రచికిత్సలో పాల్గొన్న కన్సల్టెంట్ కార్డియోథొరాసిక్ సర్జన్లు డాక్టర్ విశాల్ ఖాంటే, డాక్టర్ రాజేశ్ దేశ్‌ముక్, చీఫ్ కార్డియాక్ ఎనస్థెటిస్ట్ డాక్టర్ సురేష్‌కుమార్ ఎసంపల్లి, కన్సల్టెంట్ ఎనస్థెటిస్ట్ డాక్టర్ రవళి సాడే, సుశిక్షితులైన ఐసీయూ సిబ్బంది, నర్సింగ్ బృందం అందరూ ఇందులో చాలా కీలక పాత్రలు పోషించారని తెలిపారు. కామినేని ఆస్పత్రిలో అత్యంత నిపుణులైన వైద్యులు తనకు ఒక సరికొత్త జీవితాన్ని అందించారని భాస్కర్ ధన్యవాదాలు తెలిపారు. వాళ్ల నైపుణ్యం, నిబద్ధత లేకపోతే తాను ఈ కష్టం నుంచి కోలుకునేవాడిని కానన్నారు. వైద్యులు సూచించిన మందులు కచ్చితంగా వాడుతూ, ఎప్పటికప్పుడు వచ్చి చూపించుకుంటానని తెలిపారు.

# బాలల్లో ఉత్తమ సాహిత్య సృష్టికి ప్రోత్సాహం అందించాలి



## - సారస్వత పరిషత్తు సమ్మేళనంలో వక్తలు

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :బాలల్లో పాఠ్యాంశాల అధ్యయనంతో పాటుగా ఉత్తమ సాహిత్య సృష్టికి ప్రోత్సాహం అందించడం తక్షణ కర్తవ్యం అని వక్తలు అన్నారు.తెలంగాణ సారస్వత పరిషత్తు డాక్టర్ దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన రెండు రోజుల 'మాతృమూర్తి కోడూరు శాంతమ్మ స్మారక బాల సాహిత్య సమ్మేళనం' బుధవారం ప్రారంభమైంది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అరచేతుల్లోకి అందడం వల్ల మంచి కన్నా దుష్పరిణామాలే ఎక్కువగా సంభవిస్తున్నాయని కూడా ఆందోళన వ్యక్తం చేశారు.ఈ పరిస్థితిలో బాలల్ని,యువతను మాతృభాష ,సాహిత్యం, కళలు, సంస్కృతి, మానవీయ మూల్యాల వైపు మళ్లించడానికి సాహిత్యమే సోపానమవుతుందని అన్నారు. పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శాంతా- వసంతా ట్రస్టు అధ్యక్షులు పద్మభూషణ్ డాక్టర్ కే ఐ వరప్రసాదరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని సమ్మేళనాన్ని ప్రారంభించారు. ప్రవాహంగా కళ్ళముందున్న మాధ్యమాల అంశాల నుంచి బాలల దృష్టి మానవ ధర్మాలు, సత్ప్రవర్తన, సంస్కృతి, సంప్రదాయాల పట్ల అభిమానం వైపు మళ్ళించాలని, ఇటువంటి కార్యక్రమాలు కొనసాగించేందుకు తెలంగాణ సారస్వత పరిషత్తుకు తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షోపన్యాసం చేస్తూ బాలలకు కథ,కవిత వంటి అంశాల్లో పోటీలు నిర్వహించి బహుమతులు అందజేసి రచనాభిరుచి వైపు ప్రోత్సాహం అందించామని, బాల సాహిత్య వికాసానికి ఇతోధికమైన కృషిని అందించే దృష్టితో రెండేళ్లుగా నిర్వహిస్తున్న బాల సాహిత్య సమ్మేళనాల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటుగా ఈ రాష్ట్రాల వెలుపల నుంచి కూడా రచయితలు , ఉపాధ్యాయులు బాలసాహితీవేత్తలు పాల్గొంటున్నారని తెలిపారు.

విశిష్ట అతిథిగా పాల్గొన్న తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కేవీ రమణాచారి ప్రసంగిస్తూ ఉత్తమ సమాజ నిర్మాణానికి బాల సాహిత్య వికాసం ఎంతో దోహదం చేస్తుందని తెలిపారు.

పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె చెన్నయ్య స్వాగతో పన్యాసం చేస్తూ సుమారు 200 మంది తెలుగు ఉపాధ్యాయులు, బాలసాహితీవేత్తలు, రచయితలు, బాల సాహిత్య వికాసానికి కృషి చేస్తున్న సంస్థల ప్రతినిధులు సమ్మేళనంలో పాల్గొం టున్నారని తెలిపారు.ప్రముఖ బాలసాహితీ వేత్త గరిపెల్లి అశోక్ సమన్వయకర్తగా వ్యవహరిం చారు.రోజంతా జరిగిన సమ్మేళనంలో 'బడిలో తెలుగు భాష', 'బాల సాహిత్యం- పత్రికలు ','బాలసాహిత్య ప్రమాణాలు'మొదలైన అంశాలపై సదస్సులు, చర్చాగోష్టులు జరిగాయి.పరిషత్తు ఈ సందర్భంగా బాలల కోసం ప్రచురించిన 'భాషా సాహిత్య వైభవం', 'ఆరోగ్యం -విజ్ఞానం',5 సంపుటాల పిల్లల కథలను అతిథులు ఆవిష్కరిం చారు.సమ్మేళనం రేపు కూడా కొనసాగుతుందని తెలిపారు.

## తెలంగాణ ఆరోగ్యశాఖ మంత్రికి వినతి పత్రం అందజేసిన పారామెడిక్ వైద్యుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు అశోక్ ఉక్కుల



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మాత్యులు దామోదర రాజనర్సింహ్మా నీ బుధవారం తెలంగాణ కమిటీ పారామెడిక్ వైద్యుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు అశోక్ ఉక్కుల ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారం కోరుతూ వినతిపత్రం అందించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.ప్రధానంగా ఆర్ఎంపి, పిఎంపి ల పైన తెలంగాణ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ విజిలెన్స్ అధికారుల ఆకస్మిక దాడులు నిలిపి వేయుట మరియు కమ్యూనిటి పారామెడిక్ శిక్షణ పునఃరుద్ధరించాలని కొరుతూ వినతి పత్రాన్ని అందించారు. మేము గత కొన్ని సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాలలో వైద్యం చేస్తున్నాము. గత కాంగ్రెస్ ప్రభుత్వం దివంగత డా?రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ %+శీ.చీశీ%.1273 తేది. 06-10-2009 నాడు ఇచ్చి కమ్యూనిటి పారామెడిక్ శిక్షణ, జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ లో వేయి గంటల శిక్షణ మాకు ఇచ్చినారు. బి.ఆర్.ఎస్. ప్రభుత్వం (టి.ఆర్.ఎస్) వచ్చిన తరువాత ఆ %+శీ% ను ప్రక్కన పెట్టి ట్రైనింగ్ నిలిపివేసి కొత్తగా జి.ఓ. నెం. 428, తేది 29-06-2016 ను ఇచ్చి ట్రైనింగ్ చేయమని అంటే గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మా సంఘం తీర్మాణం మేరకు శిక్షణ తీసుకోలేదు. ఆ యొక్క జి.ఓ. లో కొన్ని మార్పులు చేయమని గత ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తూనే ఉన్నా పట్టించుకోక కాలయాపన చేసినారు. గత ప్రభుత్వం మా సమస్యలను పట్టించుకోక, మాకు శిక్షణ ఇవ్వలేదు. సర్టిఫికెట్స్ కూడా ఇవ్వలేదు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఆర్ యం పి , పిఎంపి ల సమస్యలను తీరుస్తామని మ్యానిఫెస్టోలో పొందుపరచడం చూసి చాలా సంతోషంతో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రేస్ పార్టీకి సపోర్టు చేసి పార్టీ గెలుపులో పాలు పంచుకున్నామన్నారు. మా యందు దయతలిచి మ్యానిఫెస్టోలో పొందుపరిచిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇట్టి విషయంలో పునరాలోచించి, మాకు శిక్షణ ఇచ్చి, మా పరిధిలో మేము వైద్యం చేసుకొనుటకు అనుమతి ఇవ్వగలరని కోరారు.

# గ్లోబల్ ఇన్నోవేషన్ ఛాలెంజ్‌లో మహీంద్రా యూనివర్సిటీ విద్యార్థులు అదుర్స్



హైదరాబాద్, మేజర్ న్యూస్: వినూత్న వ్యాపార భావనలే లక్ష్యంగా అమెరికాలోని మసాచుసెట్స్‌కు చెందిన బాబ్సన్ కాలేజ్ నిర్వహించిన వార్షిక పోటీలలో మహీంద్రా యూనివర్శిటీ విద్యార్థులు అదుర్స్ అనిపించారు. ఈ పోటీలలో ద్వితీయ, తృతీయ స్థానాలు కైవసం చేసుకున్నారు. 'ది బాబ్సన్ కోలాబరేటివ్ గ్లోబల్ స్టూడెంట్ ఛాలెంజ్ 2024'లో 20 దేశాలలోని 25 పాఠశాలల నుంచి 2,414 మంది విద్యార్థులు పాల్గొన్నారు.'హార్వెస్టెడ్ రోబోటిక్స్' అనేది అధునాతన లేజర్‌లు, రోబోటిక్స్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం ద్వారా రైతులకు రసాయన రహిత కలుపు నిర్వహణ పరిష్కారాన్ని అందించడం ద్వారా వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడమే ఈ ప్రాజెక్టు లక్ష్యం. ఈ బృందం రెండో స్థానాన్ని సంపాదించింది. ఈ బృందంలో రాహుల్ ఆరెపాక, ప్రణవ్ మొగ్గ్లీ, సాయి ఫణి, సంజయ్ ప్రమోద్, అతిన్ సకీర్‌లు ఉన్నారు.'ఈ సందర్భంగా మహీంద్రా యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ యాజులు మేడూరి మాట్లాడుతూ ఈ అవార్డులు మా విద్యార్థుల ప్రతిభ, అంకితభావం, వినూత్న ఆలోచనలకు నిదర్శనమన్నారు. మహీంద్రా విశ్వవిద్యాలయంలో సృజనాత్మకత, సమస్య పరిష్కారాన్ని ప్రోత్సహించే వ్యవస్థాపక వాతావరణాన్ని పెంపొందించడానికి అంకితభావంతో ఉన్నామన్నారు. ప్రపంచ వేదికపై మా విద్యార్థులు సాధించిన ఈ విజయం విద్యలో శ్రేష్ఠత, ఆవిష్కరణల పట్ల మా తిరుగులేని నిబద్ధతను తెలియజేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా మహీంద్రా యూనివర్శిటీ సెంటర్ ఫర్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, ఇన్నోవేషన్ (సీఈఐ) ప్రొఫెసర్, హెడ్ డాక్టర్ రాజ్‌కుమార్ ఫటాటే మాట్లాడుతూ ఈ ఛాలెంజ్‌లో మా విద్యార్థులు రాణించడం, మా విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో పోటీపడే సామర్థ్యాన్ని ప్రదర్శిస్తుందన్నారు. సీఈఐ మార్గదర్శకత్వం ఈ యువ ఆవిష్కర్తలను విజయపథంలో నడిపించడంలో కీలకపాత్ర పోషించిందన్నారు.

# విత్తనాలు, ఎరువులు, పురుగుమందులకు కొరత లేదు

మెదక్ మున్సిపాలిటీ పరిధిలోని పి ఎస్ సి సి కేంద్రంలో పంపిణీ చేస్తున్న జీలుగు విత్తనాల వివరాలను అడిగి తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; ఖరీఫ్ సీజన్ సాగు కోసం జిల్లాలో విత్తనాలు, ఎరువులు, పురుగు మందులకు కొరత లేదని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ స్పష్టం చేశారు. బుధవారం మెదక్ మున్సిపాలిటీ పరిధిలోని పి ఎస్ సి సి కేంద్రంలో పంపిణీ చేస్తున్న జీలుగు విత్తనాల వివరాలను మరియు సీడ్ అండ్ ఫెర్టిలైజర్స్ గురించి అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ సాగు పై ఖరీఫ్ సీజన్



వాడాలని పిలుపు నిచ్చారు. నకిలీ విత్తనాలు ఎక్కడైనా విక్రయిస్తునట్టు సమాచారం ఉంటే సంబంధిత అధికారులకు తెలియజేయాలని కోరారు. పోలీసులు, వ్యవసాయ అధికారులు, దుకాణాల డీలర్లు కలిసి వీటిని అరికట్టాలని సూచించారు. నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు బాగుంటేనే అందరం బాగుంటామని వివరించారు. అనంతరం డీలర్ల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.పచ్చిరొట్ట విత్తనాలు నాటుటకు జూన్ రెండవవారం వరకు సమయం



సాగులో జిల్లాలో వరి 3,73, 509 ఎకరాలలో పంటలు సాగు అవుతాయిని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారని తెలిపారు.దీనిలో ముఖ్యంగా వరిపంట 327113, ప్రత్తి 40 619 ఎకరాలు, మొక్కజోన్న 2820 ఎకరాలు, కంది 1125 ఎకరాలు మరియు ఇతర పంటలు 1832 ఎకరాలు సాగుకు ప్రణాళికలు వేయడం జరిగిందని అన్నారు.ఈ మేరకు పక్కా ప్రణాళికతో సాగుకు సంబంధించి విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందుబాటులో ఉండేలా అన్ని చర్యలు తీసుకున్నామని వివరించారు. ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం రైతులకు ఎరువులు దుకాణాల డీలర్లు ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం 32088 ప్యాకెట్ల పత్తి విత్తనాలు డీలర్ల దుకాణాలలో అందుబాటులో ఉన్నావని తెలిపారు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని స్పష్టం చేశారు. ప్రతి డీలర్ లైసెన్స్ రెన్యువల్ చేసుకోవాలని, తమ దుకాణంలోని స్టాక్ వివరాలు బోర్డు పై ప్రదర్శించాలని, వాటి వివరాలు ఆన్లైన్ లో ఎంట్రీ చేయాలని సూచించారు. గడువు ముగిసిన ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు అమ్మవద్దని పేర్కొన్నారు. ప్రతి అమ్మకానికి సంబంధించి రసీదు రైతులకు అందజేయాలని కలెక్టర్ తెలిపారు. రైతులు కూడా తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని సూచించారు. రైతులు డీఏపీ ఉన్నదని రైతులు గుర్తించాలన్నారు.పచ్చిరొట్ట పంటలు మెదక్ జిల్లాలో 6400 క్వింటాల్ అవసరం అవుతాయని ప్రణాళిక వేసుకోవడం జరిగిందని. దీనికి గాను ఇప్పటి వరకు 4462 క్వింటాళ్లు పచ్చి రొట్ట విత్తనాలు రైతులకు అందించడం జరిగింది. మిగిలిన 1938 క్వింటాళ్ల విత్తనం కూడా వారం రోజులలో రైతులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు కావున రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అందరికీ సరిపడా విత్తనాలను అంద చేయుటకు చర్యలు చేపట్టామని తెలిపారుఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల తెరిసేలోపు విద్యార్థులకు ఏకరూప దుస్తులు తయారు చేసి అందించాలి

–జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; స్థానిక పాపన్నపేట మండలం లోని పోచంపల్లి లో మహిళ స్వశక్తి సంఘం ఆధ్వర్యంలో లో నిర్వహిస్తున్న కుట్టు మిషన్ కేంద్రాన్ని బుదవారం కలెక్టరు సందర్శించరు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదివే విద్యార్థులకు నాణ్యమైన ఏకరూప దుస్తులు తయారు చేసే అందించాలని పాఠశాల పున ప్రారంభం అయ్యే లోపు ఏకరూప దుస్తులు తయారు చేసే పాఠశాల ప్రారంభం ఆయన తర్వాత విద్యార్థులకు అందించాలన్నారు.



ఈ కార్యక్రమం లో తాహాసిల్దార్ లక్ష్మణ్ బాబు ఆర్ ఐ నాగరాజు సంబంధిత స్వశక్తి మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్



నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని బాచేపల్లి గ్రామ నాయకుడు యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పత్తి గారి శ్రీకాంత్ బుధవారం ఒ ప్రకటనలో కోరారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి అనంతరం కూడా ఇంతవరకు నారాయణఖేడ్ నియోజకవర్గానికి మంత్రి పదవి నోచుకోలేదన్నారు సీఎం పెద్దమనసు చేసుకొని మారుమూల ప్రాంతమైన నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యే డాక్టర్ పి.సంజీవరెడ్డి కి మంత్రి పదవి కట్టబెట్టాలని వారు కోరారు

## ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

మాజీ ఉపసర్పంచ్ వెంకటేశం



నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని మునిగేపల్లి మాజీ ఉపసర్పంచ్ జింకల వెంకటేశం బుధవారం ఒ ప్రకటనలో కోరారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి అనంతరం కూడా ఇంతవరకు నారాయణఖేడ్ నియోజకవర్గానికి మంత్రి పదవి నోచుకోలేదన్నారు సీఎం పెద్దమనసు చేసుకొని మారుమూల ప్రాంతమైన నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యే డాక్టర్ పి.సంజీవరెడ్డి కి మంత్రి పదవి కట్టబెట్టాలని వారు కోరారు

## ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసిన ఏవో, ఎస్ఐ



న్యాల్కల్, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన న్యాల్కల్తోపాటు చాల్కి గ్రామాల్లోని ఎరువుల, పురుగు మందుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి లావణ్య, హద్నూర్ ఎస్?ఐ రామనాయుడులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుకాణదారులు పత్తి , ఇతర విత్తనాలు, ఎరువులు విక్రయిస్తున్నప్పుడు రైతులకు కచ్చితంగా ఒరిజినల్ రసీదును ఇవ్వాలని ప్రభుత్వం అనుమతించిన విత్తనాలనే అమ్మాలని సూచించారు. స్టాక్ బోర్డు పై వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో పొందుపరచాలని తెలిపారు. బిల్ బుక్కులను, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం ఎరువుల గోదాములకు వెల్లి ఏ ఏ ఎరువులు ఎంత స్టాక్ లో ఉన్నాయని తనిఖీ చేశారు. దుకాణ దారులు ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు అధిక ధరలకు అమ్మితే కఠినమైన చర్యలు తప్పవని అన్నారు. అలాగే రైతులు తప్పని సరిగా రసీదులు తీసుకోవాలని రైతులకుసూచించారు.

# పంట విత్తనాలపై అవగాహన



జహీరాబాద్ మేజర్ న్యూస్ : వ్యవసాయ భూమిలో రైతులు వేసే పంట విత్తనాలపై అవగాహన కల్పిస్తూ కొహీర్ మండల వ్యవసాయ అధికారి నవీన్ కుమార్ అన్నారు. మండల కేంద్రమైన కొహీర్, మండల పరిధిలోని చింతల్ గట్టు, మనియార్ పల్లి, గురుజువాడ, బడంపేట గ్రామాలలో రైతులకు వ్యవసాయ పంట విత్తనాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ పంట విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు దుకాణ యాజమాన్యం దగ్గర రశీదు తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరు పంట సాగుపై ముందస్తు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఖధీర్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శిలు, గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## యూత్ ట్రైనింగ్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని మనూర్ మండల్ రాయపల్లి గ్రామంలో ఎస్బిఐ ఫౌండషమ్ మరియు భవిష్య భారత్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహింప బడుతున్న ఆర్మీ ట్రైనింగ్ సెంటర్ జరిగిన రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి విచేసినందుకు చాలా సంతోషంగా ఉందని నా నియోజకవర్గంలో ఇలాంటి శిబిరం నడవడం గర్వాంగా





ఉందని దానికి ఎస్బిఐ ఫౌండేషన్ మరియు భవిష్య భారత్ సంస్థలకు ప్రత్యక ధన్యవాదాలు తెలిపారు ఇలాంటి ఆర్మీ శిబిరానికి అమ్మాయిలు రావడం చాలా గర్వాంగా ఉందని నేను కూడా ఎన్సిసి క్యాండెట్ అని అన్నారు ఇలాంటి శిబిరాలకి ప్రోత్సహం అవసరం అని నేను కూడా ప్రభుత్వం తో మాట్లాడి మీకు సహకరంగా ఉంటానని మొదటి పనిగా నా శాలరీ నుండి 25,000 రూపాయలని డొనేట్ చేస్తున్నని మరియు ఆరోగ్య శిబిరాల గురించి చెప్పారు మీ ఫౌండేషన్ నుండి సగం నిధులు సమకురిస్తే మిగతా సగం నా స్నేహితులతో మరియు ప్రభుత్వంతో మాట్లాడి సమకూర్చే కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామచందర్ ఎంపీటీసీ దొండి రావు కో ఆప్షన్ సభ్యులు సలీమ్ కరముంగి మాజీ సర్పంచ్ గుండె రావు పాటిల్ నియోజకవర్గ రైతు సాధన సమితి అధ్యక్షులు జ్ఞానేశ్వర్ పాటిల్ క్యాంప్ నిర్వాహకులు జె సి ఓ జగదీష్ సింగ్ క్యాంప్ మేనేజర్ జహంగీర్ అసద్ జహీర్ పవన్ తదితరులు పాల్గొన్నారు




## నూతన వస్త్రధారణ కార్యక్రమంలో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి పి.చంద్రశేఖర్ రెడ్డి



నారాయణఖేడ్ సూర్య మెజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని సిర్గాపూర్ మండల్ గార్డెగావ్ గ్రామనికి చెందిన బీర్ గొండ కుమారుడు కూతురి నూతన వస్త్రాధారణ వేడుకలో పాల్గొని ఆ చిన్నారులను ఆశీర్వదించి నూతన వస్తదాన శుభాకాంక్షలు తెలిపిన డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట ఈశ్వరప్ప జానీ పటేల్ అశోక్ డీలర్ నారాయణ మారుతీ గొండ గంగు గొండ రాజు రమేష్ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పతాక ఆవిష్కరణ
- గ్రామం/మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ప్రజాప్రతినిధులందరినీ భాగస్వామ్యం చేయాలి.
- అన్ని శాఖల ప్రభుత్వాధికారులు కార్యాలయ సిబ్బందికి జూన్-02 ఆదివారం ప్రభుత్వ సెలవు రద్దు
- ప్రభుత్వ కార్యాలయాలు విద్యుత్ కాంతులతో వెదజిల్లాలి, లైటింగ్ ఏర్పాటు చేయాలి.
- ఎన్నికల కోడ్ ఉన్నందున రాజకీయ ఉపన్యాసాలు లేవు.





మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; బుధవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో జూన్ 02 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు ,సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమావళికి లోబడి వేడుక నిర్వహించాలని తెలంగాణ కొత్త రాష్ట్రంగా ఏర్పడి 2024 దశాబ్ద సంవత్సరం కావడంతో జిల్లాలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పతాక ఆవిష్కరణ గావించాలని సూచించారు. గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సర్పంచుల పాలన ముగిసిన సందర్భంలో ప్రత్యేక అధికారుల ద్వారా పతాకావిష్కరణ ఉంటుందని, అన్ని ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ అలంకరణ చేయాలని, అందరిని ఆహ్వానించాలని ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి ఎవరు కూడా ప్రవర్తించవద్దని సూచించారు.ఎమ్మెల్యేలు / మేయర్‌లు / జెడ్‌పి చైర్‌పర్సన్‌లు, చైర్‌పర్సన్ డిసిసిబి మరియు డీసీఎంఎస్ , మున్సిపల్ చైర్‌పర్సన్‌ల కార్యాలయాల అధిపతులు వంటి ప్రముఖులందరూ తమ తమ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించవలసిందిగా వివరించారు.ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ఎలాంటి రాజకీయ ఉపన్యాసాలకు అవకాశం లేదన్నారు.అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులకు సెలవు లేదన్నారు.సమీకృత కలెక్టర్ కార్యాలయం లో జూన్ 2 న ఉదయం 9 గంటలకు కలెక్టర్ చేతుల మీదుగా పతాక ఆవిష్కరణ చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

### యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్



నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని బాచేపల్లి గ్రామ నాయకుడు యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పత్తి గారి శ్రీకాంత్ బుధవారం ఒ ప్రకటనలో కోరారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి అనంతరం కూడా ఇంతవరకు నారాయణఖేడ్ నియోజకవర్గానికి మంత్రి పదవి నోచుకోలేదన్నారు సీఎం పెద్దమనసు చేసుకొని మారుమూల ప్రాంతమైన నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యే డాక్టర్ పి.సంజీవరెడ్డి కి మంత్రి పదవి కట్టబెట్టాలని వారు కోరారు.

## ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

### : మాజీ ఉపసర్పంచ్ వెంకటేశం



నిజాంపేట్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని మునిగేపల్లి మాజీ ఉపసర్పంచ్ జింకల వెంకటేశం బుధవారం ఒ ప్రకటనలో కోరారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి అనంతరం కూడా ఇంతవరకు నారాయణఖేడ్ నియోజకవర్గానికి మంత్రి పదవి నోచుకోలేదన్నారు సీఎం పెద్దమనసు చేసుకొని మారుమూల ప్రాంతమైన నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యే డాక్టర్ పి.సంజీవరెడ్డి కి మంత్రి పదవి కట్టబెట్టాలని వారు కోరారు.

## విత్తనాలు కొనుగోలులో రైతులు జాగ్రత్తలు పాటించాలి



పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్ : రైతులు విత్తనాలు కొనుగోలులో జాగ్రత్తలు పాటించాలని మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారులు స్వాతి సుభాష్ లు బుధవారం పలు గ్రామాలలో రైతులకు అవగాహన కల్పించారు... రైతులు వ్యవసాయ శాఖ అధికారులు సూచించిన పంటలను వేయాలని వారు సూచించారు... ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా మాణిక్ ప్రభు జాతర బోనాలు

పెద్ద శంకరంపేట్... మేజర్ న్యూస్ మండల పరిధిలోని మక్తా లక్ష్మాపూర్ గ్రామంలోమాణిక్ ప్రభు జాతర ఉత్సవాలలో భాగంగా బుధవారం మహిళలు గ్రామ ప్రజలు ఘనంగా బోనాలు నిర్వహించారు. గ్రామ పురవీధుల గుండా గ్రామ పరిధిలోని ఆలయాల చుట్టూ బాజా భజంత్రీలతో మహిళలు గ్రామ ప్రజలు బోనాలు నెత్తిన పెట్టుకొని ఊరేగింపుగా వెళ్లి స్వామివారికి సమర్పించారు.. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ బోయిని కవితా రమేష్ మాజీ ఎంపీటీసీ ఆకుల స్వప్న శ్రీనివాస్ తాజా మాజీ ఉప సర్పంచ్ కురుమ పోచయ్య అధిక సంఖ్యలో మహిళలు భక్తులు పాల్గొన్నారు...



సూర్య



## అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో సమూల మార్పును తీసుకువచ్చేందుకుగాను అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పనులను యుద్ధ ప్రాతిపదికన చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన డ్రింకింగ్ వాటర్,మైనర రిపేర్లు,టాయిలెట్స్, విద్యుదీకరణ, బాలికలకోసం కొత్తగా టాయిలెట్ల ఏర్పాటు పనుల పురోగతి,బడిబాట, టెస్ట్‌బుక్స్,నోట్ బుక్స్,యూనిఫారమ్ తదితర అంశాలపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో సమూలమైన మార్పులు తెచ్చేందుకు చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పనులను లక్ష్యంగా నిర్దేశించుకుని జూన్,10లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనలో భాగంగా 384 చేపట్టిన త్రాగునీరు, టాయిలెట్స్,మైనర్ రిపేర్లు, బాలికలకోసం టాయిలెట్స్,విద్యుదీకరణ పనులు ఇప్పటివరకు ఎన్ని పూర్తి అయ్యావని,ఇంకా ఎన్ని చేపట్టవల్సి ఉన్నవి,వాటిని ఏప్పటిలోగా పూర్తి చేస్తారని అధికారులను అడిగి తెలుసుకున్నారు. జూన్,4వ తేదిన ఎన్నికల ఫలితాలు,ఇతరత్రా పనులన్నికలిపి,జూన్,7వ తేదివరకు, ఆతర్వాత జూన్,10వ తేదివరకు ఈ పనులన్ని పూర్తి చేయాలని,జూన్,3వ తేదినుంచి పెద్ద ఏత్తున కార్యక్రమాలు చేపట్టాలని, మురికివాడల్లోనున్న పిల్లలు బడిబాట పట్టేలా ప్రధానోపాధ్యాయులు చూడాలని,ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలు పెద్ద ఏత్తున చేరేటట్లు చూడాలన్నారు. ఆరు సంవత్సరాలనుంచి పిల్లలను అంగన్‌వాడి కేంద్రాల్లో చేరేటట్లు చూడాలని, డ్రాప్ అవుట్ లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని సి.డి.పి.ఓ.లను కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలల ప్రారంభం రోజున బెలూన్స్ పెట్టి పాఠశాలలను అందంగా తీర్చిదిద్దాలని, టెక్ట్‌బుక్స్,నోట్ బుక్స్,యూనిఫారంలను పంపిణీ చేపట్టాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టరు పాటిల్ హేమంత్ కేశవ్,కదిరవన్ పొలాని, డి.ఈ.ఓ. ఆర్. రోహిణి, టి.జి.డబ్ల్యు.ఐ.డి. ఏగ్జిక్యూటీవ్ ఇంజనీర్ షఫిమియా, టిజిఎంఎస్.ఐడిసి,ఈ.ఈ. చలపతిరావు,నాయుడు,ప్రత్యేక అధికారులు, డిప్యూటీ ఐ.ఓ.స్,డిప్యూటీ ఈ.ఓ.లు,ఏ.ఈ.లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ తల్లి ప్రథమ వార్షికోత్సవ వేడుకలకు శ్రీశైలం గౌడ్‌కు ఆహ్వానం



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, చింతల్ 128 డివిజన్, భగత్ సింగ్ నగర్, హెచ్‌ఎంటి లోని శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ ఆలయ కమిటీ సభ్యులు బుధవారం మాజీ ఎమ్మెల్యే, కూన శ్రీశైలం గౌడ్ ని తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారి ఆధ్వర్యంలో జూన్ 2 వ తేదీన జరిగే ఆలయ ప్రథమ వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేయాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సాంబయ్య, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మచ్చ దేవేందర్‌పై మనువాదులు, పాపిస్టుల మానసిక దాడిని ఖండించిన ప్రజా సంఘాలు

ఆల్వాల్, మేజర్ న్యూస్ : విముక్త చిరుతల కచ్చి పార్టీ తెలంగాణా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, పాటల రచయిత, వాగ్గేయకారుడు, మచ్చ దేవేందర్ ను పాటలు పాడవద్దని, రచనలు చేయవద్దని, అంటూ భూతులు తిడుతూ పాపిస్తులు, మనువాదులు ఆయన పై చేస్తున్న మానసిక దాడులను ఖండిస్తున్నామని అనగారిన ప్రజల హక్కుల పోరాటం కమిటీ మరియు తెలంగాణ అంబేద్కర్ ఎవజన సంఘం, జాజ్జనక కలామండలి, గద్దెర్ అభిమాన సంఘాల ప్రతినిధులు తెలిపారు. బుధవారం వారువిడుదల చేసిన ప్రకటనలో మచ్చ దేవేందర్ పై తలతిక్క ప్రకటనలు మానుకోవాలని హితావు పలికారు. ఈ మనువాదులు ఆయనను ని అంతు చూస్తామని,దాడి చేస్తామని బెదిరిస్తూ మానసిక వేదనకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఈ విధమైన దాడిని వెంటనే మానుకోవాలని, మచ్చ దేవేందర్ పై ఈగ వాలిన దళిత ఎస్ సి, ఎస్.టి, బి. సి., ఓబిసి, మైనారిటీ, విద్యార్థి సంఘాలు చూస్తూ ఊరుకోవని, మనువాదులను దేశవ్యాప్తంగా , చేసే దాడులను, అంబెడ్కర్ వాదులు ప్రజా స్వామిక వాదులు, ప్రగతి శీల వాదులు ఖండించాలని కోరారు.

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడులకు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియాగాంధీని ఆహ్వానించడం శుభ పరిణామం-కె. వెంకటేష్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్,2వ తేదిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కనివిని ఏరుగనిరీతిలో నిర్వహించే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో పాల్గొనేందుకు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియాగాంధీని ఆహ్వానించడంతో ఎంతో శుభ పరిణామని కాంగ్రెస్ పార్టీ చార్మినార్ నియోజకవర్గం ఇన్‌ఛార్జీ కె. వేంకటేష్ అన్నారు. ఆనేద దశాబ్దాలుగా తెలంగాణ రాష్ట్ర ప్రజలు రాష్ట్ర సాధనకోసం ప్రత్యేకంగా ఉధ్యమాలు చేపట్టి,తమ ప్రాణాలను త్యాగం చేయడంతో,వారి త్యాగాలను గుర్తించిన నాటి యు.పి.ఏ. చైర్మన్ సోనియాగాంధీ కృషి,పట్టుదలవల్ల పార్లమెంట్‌లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర బిల్లును ప్రవేశపెట్టి బిల్లును ఆమోదించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. దేశంకోసం తన




భర్త రాజీవ్‌గాంధీ మరణించిన తర్వాత ఎంతో గుండె ధైర్యంతో దేశ ప్రజలకోసం నిస్వార్ధంగా సేవలు అందిస్తున్నారని, తన కుమారుడు రాహుల్ గాంధీని, కుమార్తె ప్రియాంక గాంధీని దేశ ప్రజలకు సేవలు అందించేందుకు ప్రజల తరపున న్యాయంకోసం పోరాడేందుకు ముందుండి నడిస్తున్నారని ఆయన చెప్పారు. భారత రాజ్యాంగంలో ఆర్టికల్-3ద్వారా కల్పించిన వెసులుబాటుతో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కారకురాలైన సోనియాగాంధీని, తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఏల్లప్పుడు రుణపడి ఉంటారని, ఆయన తెలిపారు. రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు సోనియాగాంధీని ఆహ్వానించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీకివెళ్ళి ఆమెనుకల్సి ఒప్పించడం ఎంతో సంతోషకరమని,స్వార్ధ రాజకీయాలకోసం సోనియాగాంధీని విమర్శించడం బి.జె.పి.,బి.ఆర్.ఎస్.నేతలకు తగదని ఆయన హెచ్చరించారు.

## గో కాస్మో - ఆర్కిడ్స్ ది ఇంటర్నేషనల్ స్కూల్లో అంతరిక్ష పరిశోధనా ప్రదర్శన

నిజాంపేట్ మేజర్ న్యూస్ : బాచుపల్లిలో గల ఆర్కిడ్స్ ది ఇంటర్నేషనల్ స్కూల్ లో అంతరిక్ష పరిశోధనపై ప్రదర్శన నిర్వహిస్తున్నామని స్కూల్ యాజమాన్యం బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా స్కూలు యాజమాన్యం తెలిపిన వివరాల ప్రకారం మే 31- జూన్ 2 వరకు సాయంత్రం 4 నుండి రాత్ర 10 వరకు స్పేస్షిప్లను నిర్మించడం నుండి నక్షత్రాలను చూడటం వరకు, ఈ ఈవెంట్ ఇతర వాటికి భిన్నంగా ఖగోళ అనుభవాన్ని అందిస్తుందని అన్నారు. విశ్వాన్ని అన్వేషించడానికి, సరదా కార్యకలాపాల మధ్య అంతరిక్ష అన్వేషణపై మీ అభిరుచిని పునరుజ్జీవింపజేయడానికి, అన్ని వయసుల వారికి ప్రవేశం ఉందని తెలిపారు. రిజిస్ట్రేషన్ కోసం https://t.ly/VXcYg ఉచిత ప్రవేశం కలదని తెలిపారు.

## ఇళ్ళ తాళాలను పగులగొట్టి చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు ఘరానా నిందితులను అరెస్టు చేసిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్,సైబరాబాద్,రాచకొండ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పలు పోలీస్ స్టేషన్ల పరిధిలోని ఇళ్ళ తాళాలను పగులగొట్టి చోరీలకు పాల్పడుతూ తప్పించుకుని తిరుగుతున్న ఇద్దరు ఘరానా నిందితులను నగర టాస్క్‌ఫోర్స్ పోలీసులు బుధవారం అరెస్టు చేసి,వారివద్దనుంచి సుమారు ఆరు కోట్లకుపైగా వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించి నగర టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. ఎస్. రాశ్మి పెరుమల్ నిందితులకు సంబంధించిన పూర్తి వివరాల వెల్లడించారు.నాగర్‌కర్నూల్ జిల్లా తూంకుంట గ్రామానికి చెందిన రత్లవత్ శంకర్ నాయక్ (31),మహబూబ్‌నగర్ జిల్లా దేవర్‌కద్ర ప్రాంతానికి చెందిన బంద్రావల్లి రాకేష్ (21)లు స్నేహితులు. వీరిద్దరు తాగుడుకు,గంజాయి సేవనంకు,దుర వ్యసనాలకు అలవాటుపడి, సునాయాసంగా డబ్బులు సంపాదించేందుకు తాళాలు ఉన్న ఇళ్ళను గుర్తించి,రాత్రిపూట ఇంటి తాళాలను విరగ్గొట్టి చోరీలకు పాల్పడుతూ తప్పించుకుని తిరుగుతున్నారు. వీరిద్దరికి గతంలో నేర చరిత్ర ఉంది,నేరాలకు అలవాటుపడ్డ వీరిద్దరిమీద హైదరాబాద్,సైబరాబాద్,రాచకొండ పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు కేసులు నమోదు అయి తప్పించుకుని తిరుగుతున్నట్లు డి.సి.పి. తెలిపారు. విశ్వాసనీయమైన సమాచారం మేరకు తమ పోలీసులు నిఘా ఉంచి,చాకచక్యంగా వీరిద్దరిని పట్టుకుని,సుమారు 6కోట్ల 70వేల విలువైన బంగారు,వెండి అభరణాలు,ఓ యమహా ద్విచక్రవాహనం,మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని డి.సి.పి. తెలిపారు. ఈదాడి కేసులో ఇన్‌స్పెక్టర్ ఎన్. రామకృష్ణ, ఎస్.ఐ.లు డి. శ్రీకాంత్‌గౌడ్ సెంట్రల్ జోన్ సిబ్బంది పాల్గొన్నారు.

# పురస్కారం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ ; ఎ న్ టీ ఆర్ జయంతి సందర్భంగా వనపర్తి కి చెందిన గన్నోజు శ్రీదేవి శాస్త్రీయ కర్ణాటక సంగీతాన్ని బోధిస్తూ దేశ విదేశాల్లో వందలాది విద్యార్థుల ను కలిగి, కర్ణాటక సంగీత శాస్త్రాన్ని నేటి తరానికి శిక్షణ ఇస్తూ, శాశ్వతంగా వేంకటేశ్వర స్వామి దీక్ష లో ఉంటూ వికాస తరంగిణీ వంటి పలు, ఆద్యాత్మిక సాంస్కృఎతిక సంఘాల కు కర్ణాటక సంగీత శాస్త్రం లో శిక్షణ ఇస్తూ సంగీత శాస్త్ర వ్యాప్తి కి కృఎషి కి గానూ గౌరవాన్ని ప్రకటిస్తూ ఎ న్ టీ ఆర్ జయంతి సందర్భంగా నందమూరి తారక రామారావు తనయుడు ప్రముఖ సినిమాటోగ్రాఫర్ నందమూరి మోహనకృఎష్ణ , నందమూరి రూప, కళారత్న కృఎష్ణ జనార్ధన్ చేతులమీదుగా స్మారక జాతీయ పురస్కారాన్ని అందుకున్నారు.

## ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తాం : కమిషనర్ తాజ్ మోహన్‌రెడ్డి



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని జూన్ 2వ తేదిన ఘనంగా నిర్వహించనున్నట్లు కమిషనర్ తాజ్ మోహన్‌రెడ్డి తెలిపారు. బుధవారం



కార్పోరేషన్ కార్యలయంలో సమావేశం ఏర్పాటు చేసి ఏర్పాట్లపై పలు సూచనలు వివిధ విభాగాల అధికారులకు చేశారు. ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అత్యంత వైభవోపేతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో డీఈ మాదవచారి, ఆర్వో ప్రభాకర్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్లు, టిపిఎస్, బిల్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ క్రీడలో గెలుపు ఓటమి సహజం

▸▸కార్యకర్తల బలమే భారతీయ జనతా పార్టీకి బలగం ▸▸మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి అందేల శ్రీరాములు యాదవ్



బాలాపూర్ మేజర్ న్యూస్( మే 29):భారతీయ జనతా పార్టీకి నాటి నుంచి నేటి వరకు కార్యకర్తల బలమే పెద్ద అండగా నిలుస్తుందని మహేశ్వరం నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఇన్చార్జి అందేల శ్రీరాములు యాదవ్ అన్నారు. బుధవారం హర్షగూడకు చెందిన బిఆర్ఎస్ నాయకులు మాజీ యువజన సంఘం అధ్యక్షులు విజయకుమార్ పవార్ బిజెపి నాయకులు రవి నాయక్ సమక్షంలో కాషాయ కండువా కప్పుకున్నారు. మహేశ్వరం నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో శ్రీరాములు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ సమాజాన్ని నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం అయ్యిందని అన్నారు. భారతీయ జనతా పార్టీ మతతత్వ పార్టీ అయితే ఎం ఐ ఎం ముస్లిం లీగ్ పార్టీతో దోస్తీ కేరళ పుస్తకావిష్కరణలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి ఎలా సెక్యులర్ అవుతారని ప్రశ్నించారు. చేవెళ్ల పార్లమెంట్ కె వి ఆర్ ఘనవిజయం తధ్యం అన్న అందేల, భారత రాష్ట్ర సమితి మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి కేవలం తన ఉనికి కోసం పోరాటం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో హర్ష గూడ కు చెందిన బిజెపి, బి ఆర్ ఎస్ నాయకులు నాదర్గుల్ బిజెపి కార్యాలయంలో కాషాయం జెండా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు.

## ట్రంక్ లైన్ పనులను పర్యవేక్షించిన సబితా ఇంద్రారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్(మే 29): బుధవారం మంత్రాల చెరువు ట్రంక్ లైన్ పనులను పర్యవేక్షించిన మాజీ మంత్రి సబితా రెడ్డి.మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మంత్రాల చెరువు వద్ద ట్రంకు లైన్ పనులను మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి పర్యవేక్షించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... వర్షాకాలం సమీపిస్తున్న సందర్భంగా త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మేయర్ దుర్గ దీప్లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, కార్పొరేటర్లు పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, కార్యకర్తలు కాలనీవాసులు కార్పొరేషన్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సానిటేషన్ సిబ్బంది గాయపడటంతో పరామర్శించిన మేయర్ లతా ప్రేమ్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 29) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సానిటేషన్ సిబ్బందికి అండగా ఉంటామని కార్పొరేషన్ మేయర్ లతా ప్రేమ్‌గౌడ్ అన్నారు. బుధవారం కార్పొరేషన్ పరిధిలోని యాదవమిత్ర కాలనీ కమాన్ వద్ద విధి నిర్వాహణలో జవాన్ నరేందర్ ద్విచక్ర వాహనంపై అదుపు తప్పి ప్రమాదానికి గురయ్యాడు. దీంతో చేతికి గాయమైంది. విషయం తెలుసుకున్న మేయర్, నరేందర్‌ను పరామర్శించారు. ఈ సందర్భంగా మేయర్ నరేందర్ రూ.5 వేల ఆర్థిక సాయాన్ని అందించి ఆదుకున్నారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ.. కార్పోరేషన్ సిబ్బందికి అండగా ఉంటామని అన్నారు. వారు కూడా విధి నిర్వాహణలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇలాంటి ప్రమాదాల భారీ పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటేషన్ ఇన్‌స్పెక్టర్ నరేష్, మున్సిపల్ జవాన్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గొర్ల కాపరి పద్మ అనే మహిళను వెంబడించి కొట్టి గాయపరిచిన పాస్టర్ దేవ సహాయం

★మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన



బాలాపూర్ మేజర్ న్యూస్(మే 29):ఈనెల 24వ తేదీ సాయంత్రం 6:00 ప్రాంతంలో గుర్రం గూడలో తన గొర్రెలు మేకలను మేపుతుండగా పాస్టర్ దేవసహాయం తనతో గొడవ పడడంతో అసభ్య పదజాలంతో దూషించి మేకలను గొర్రెలను గాయపరిచాడని తనపై దాడికి ప్రయత్నిస్తుంటే ఎదురుగా ఉన్న ఇంట్లోకి పరిగెత్తడంతో తనను వెంబడించి ఇంట్లోకి తెరపడి తనను చీపిరితో విపరీతంగా కొట్టి గాయపర్తి తన కుక్కతో కనిపించిన పాస్టర్ దేవ సహాయం గురించి పద్మ ఫిర్యాదు చేసింది. సీసీ ఫుటేజీ లో ఉన్న వీడియోల ఆధారంగా బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసి పాస్టర్ దేవసహాయాన్ని కఠినంగా శిక్షించాలని ఆమె కోరారు. పాస్టర్ దేవ సహాయం పై 448, 324, 56,59 కేసు నమోదు చేసినట్లు మీర్పేట్ పోలీసులు తెలిపారు.

## చేవెళ్ల గడ్డపై బీజేపీ జెండా ఎగరడం ఖాయం

-400సీట్లతో దేశంలో మళ్లి బీజేపీదే అధికారం

-మూడోసారి దేశానికి మోడీయే ప్రధాని

- బీజేపీ జిల్లా నాయకులు కుంచం శ్రీనివాస్



చేవెళ్ల,మేజర్‌న్యూస్(మే 29) :పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల గడ్డపై బీజేపీ ఎగరడం ఖాయమని బీజేపీ జిల్లా నాయకులు కుంచం శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఆయన మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ.... చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో కొండా విశ్వేశ్వర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుస్తారని, మూడోసారి దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న ఘనత బీజేపీకి, నరేంద్రమోడీకే దక్కిందన్నారు. ప్రపంచంలో ఐదో సంపన్న దేశంగా భారత దేశాన్ని ఉంచిన ఘనత ప్రధాని మోడీది అని అన్నారు.తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు చరమగీతం పాడారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటిల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేస్తుందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కరెంట్ కోతలతో పాటు కరువు వచ్చిందన్నారు. దేశానికి నరేంద్రమోడీ పాలన శ్రీరామరక్ష అని, మోడీ పాలనలో దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. దేశ రక్షణ, ప్రజల భద్రత విషయంలో మోడీ తీసుకున్న నిర్ణయాలు ప్రపంచ దేశాలకు ఆదర్శం అన్నారు. తెలంగాణను అప్పుడు కేసీఆర్ కుటుంబం దోచుకుంటే, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకునేందుకు ప్రయత్నిస్తుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 400 సీట్లతో దేశంలో మళ్లి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## ఘనంగా టీ పి ఆర్ క్రికెట్ అకాడమీ ఐదవ వార్షికోత్సవం



బాలాపూర్ మేజర్ న్యూస్(మే 29):మీర్పేట్లోని టి పి ఆర్ అకాడమీ 5వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇండియన్ క్రికెటర్ కె. ఎస్.భరత్, డి సి పి శ్రీనివాసులు, కోచ్ రమాకాంత్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి తీగల జనార్దన్ రెడ్డి కార్పొరేటర్ అక్కి మాధవి ఈశ్వర్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కే ఎస్ భరత్ మాట్లాడుతూ... ప్రపంచంలోనే క్రికెట్ కు మంచి ఆదరణ ఉందని తెలిపారు. క్రికెటర్ కావాలి అంటే దాదాపు 8 గంటలకు పైగా ప్రాక్టీస్ చేయాలని పేర్కొన్నారు. క్రికెట్లో ప్రతిభ కనబరిచిన వారికి మంచి భవిష్యత్తు ఉందని అన్నారు. చదువుపై దృష్టి పెట్టాలని తెలిపారు, సోషల్ మీడియాలో వచ్చిన వార్తలను పక్కన పెట్టి తన ఆటను ఆడాలని చెప్పారు. డి సి పి శ్రీనివాసులు మాట్లాడుతూ.... క్రీడలు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని పేర్కొన్నారు. విజయం సాధించేంత వరకు పట్టు వదలను విక్రమార్కుల్లా సాధన చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు. అనంతరం విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆపుతులను అలరించాయి కార్యక్రమంలో అకాడమీ మేనేజర్ ఈశ్వర్ గౌడ్, అభిమానులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## రుద్రారం లో ముగిసిన గ్రామ స్థాయి పోటీలు

- ప్రథమ బహుమతి 10వేలు - ద్వితీయ బహుమతి 5వేల - క్రికెట్ కిట్లు పంపిణీ



షాబాద్ మేజర్ న్యూస్ : షాబాద్ మండల కేంద్రంలో ని రుద్రారం గ్రామంలో గత మూడు రోజుల నుండి యువతను శారీరక,మానసిక ఆరోగ్యానికి ఉపయోగపడే క్రీడా పోటీలను రుద్రారం గ్రామానికి చెందిన కావలి మాణిక్యం ఆధ్వర్యంలో నిర్వహించారు.క్రీడల వల్ల మానసిక ఆరోగ్యం,శారీరక దృఢత్వనికి ఉపాయోగపడతాయని అన్నారు.క్రికెట్ పోటీల్లో మొదటి బహుమతి శివాజీ టీం 10 వేల నగదు, షీల్డ్, రెండవ బహుమతి సర్దార్ వల్లభాయ్ పటేల్ టీం 5 వేల నగదు,షీల్డ్ ప్రదానం చేశారు.అనంతరం క్రిడాలని ప్రోత్సహించాలని క్రికెట్ కిట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ జట్ల ఆటగాళ్ళు, గ్రామ స్తులు పాల్గొన్నారు.

## పనులను వేగవంతంగా చెయ్యాలి

★మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్(మే 29): మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మంత్రాల చెరువును మాజీ మంత్రి మహేశ్వరం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. బుధవారం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మంత్రాల చెరువులో అసంపూర్తిగా ఉన్న పనులను, వాకింగ్ ట్రాక్ పనులను, ఎస్ ఎన్ డి పి నాలా పనులను, చెరువును మంచి చెట్లతో సుందరంగా తీర్చిదిద్దాలని అధికారులను శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ఆదేశించారు. వారి వెంట మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ఎం దుర్గా దీప్లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ మోడల్ బాలకృష్ణ, కార్పొరేటర్ సిద్ధాల లావణ్య బీరప్ప, సిద్దాల పద్మ అంజయ్య, నగరపాలక సంస్థ అధికారులు, ఎస్సీ ఆంజనేయ ప్రసాద్ డి ఈ ఈ వెంకన్న, ఏ ఈ ఈ శ్రీనివాసులు, నాయకులు శీను నాయక్, ఇరిగేషన్ శాఖ అధికారులు, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి ఎమ్ ఎల్ ఆర్ కాలనీవాసులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# జొన్నల కొనుగోలు కేంద్రం పరిశీలించిన కలెక్టర్

## రైతులకు ఇబ్బందులు కలిగించొద్దని సూచన



ఝరాసంగం,మేజర్ న్యూస్: జొన్నల కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించొద్దని, ఏమైన సమస్యలు ఉంటే తెలియజేయాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి రైతులను సూచించారు.బుధవారం ఝరాసంగం ప్రాథమిక వ్యవసాయ కేంద్రం అద్వర్యంలో నిర్వహిస్తున్న జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రైతులకు ఎదురౌతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంగం కె గ్రామానికి చెందిన రైతు రవీందర్రెడ్డి,ఝరాసంగం కు చెందిన మహిళా రైతు మాట్లాడుతూ తమ



స్వంత పొలంలో జొన్న పంట వేశామని వాటిని విక్రయించడానికి కొనుగోలు కేంద్రానికి వస్తే పంట ఆన్లైన్ కాలేదని సదరు పంటను విక్రయించడానికి టోకన్ ఇవ్వడంలేదని వాపోయారు.వ్యవసాయ అధికారులు పంటలు నమోదు చేయడానికి ఫీల్డు రావడంలేదని దీంతో గత్యంతరం లేక పంట వేసిన తర్వాత సంబందిత ఏఈఓకు వాట్సప్ ద్వారా వివారాలు పంపి ఆన్లైన్లో నమోదుచేయాలని కోరినా చేయలేదని ఆ రైతులు తెలిపారు.వెంటనే ఏఓను పిలిచి ఈ సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.ఇప్పటి వరకు ఎంత ప్రోక్యూర్మెంట్ చేశారు.వీరిలో ఎంత మంది రైతులకు పేమెంట్ అయ్యింది ఇంకా ఎంత పంట కొనుగోలు కేంద్రానికి రావలసి ఉందని సంబందిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ రెండు రోజులలో ఎంత కొనుగోలు చేసే అవకాశం ఉందని అడిగారు.అక్కడి నుండి మహిళా సంఘాల సభ్యులు పాఠశాల విధ్యార్థుల స్కూల్ యూనిఫాం కుడుతున్న సెంటర్ను సందర్శించారు.క్లాత్ క్వాలిటీ,స్టిచ్చింగ్ విధానం పరిశీలించారు. ఇందులో జహీరాబాద్ ఆర్డీఓ ఎస్.రాజు,తహసీల్దార్ సంజీవ్రావు,ఎంపీడీఓ సుధాకర్,మార్క్ఫెడ్ డీఎం శ్రీదేవి,ఏఓ వెంకటేశం తదితరులు కలెక్టర్ వల్లూరి క్రాంతి వెంట ఉన్నారు.

# ఫర్టిలైజర్ షాప్స్ రికార్డులు తనిఖీ చేసిన వ్యవసాయ అధికారి ఏవో భోగేశ్వర్ ఎస్సై సిహెచ్ తిరుపతి



కోహెడ మేజర్ న్యూస్: మండలలోని ఫెర్టీలైజర్ షాపులని మండల వ్యవసాయ అధికారి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులని పరిశీలించారు.ఈ సందర్భంగా ఏఓ భోగేశ్వర్ మాట్లాడుతూ..నకిలీ విత్తనాలు అమ్మినట్లైతే ఫెర్టీలైజర్ షాపులను సీజ్ చేయడం జరుగుతుదన్నారు.రైతులు లూజ్ గా ఉన్న సంచులలోని విత్తనాలు కొనుగోలు చేయవద్దన్నారు.విత్తన ప్యాకెట్,బిల్లును పంటకాలం పూర్తయ్యే వరకు రైతులు భద్రపరుచుకోవాలన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపబడిన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. విత్తన డీలర్లు విత్తన చట్టాన్ని అతిక్రమిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ఆయన వెంట విస్తరణ అధికారులు శివకుమార్, మహిపాల్,రేఖ,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు ఎరువులు అమ్మితే కఠిన చర్యలు.. పేట ఎస్ఐ శంకర్..



పెద్ద శంకరంపేట.. మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేటలో నకిలీ విత్తనాలు ఎరువులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్సై శంకర్ అన్నారు. బుధవారం పెద్ద శంకరంపేట లోని జిల్లా ఎస్పీ బాలస్వామి ఆదేశానుసారం దుకాణాలను తనిఖీ చేశారు.. రైతులు ఎరువులు విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణంలో తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని ఆయన సూచించారు.. ఎక్కడైనా నకిలీ విత్తనాలు నకిలీ ఎరువులు అమ్మితే వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.. రైతులు విత్తనాలు ఎరువుల కొని సమయంలో జాగ్రత్తలు పాటించాలని పేట ఎస్సై సూచించారు.. అయిన వెంట అగ్రికల్చర్ ఆఫీసర్ రాజేష్ ఎస్ ఐ డి శంకర్ తదితరులు పాల్గొన్నారు...

# మట్టిని తరలిస్తున్న టిప్పర్ల పట్టివేత



బెజ్జంకి,సూర్యన్యూస్: మండల పరిధిలోని చీలాపూర్ పల్లి గ్రామం నుంచి మట్టిని అక్రమంగా తరలిస్తున్న మూడు టిప్పర్లను,జెసిబిని టాస్క్ ఫోర్స్ పోలీసులు మంగళవారం రాత్రి పట్టుకుని బెజ్జంకి పోలీసులకు అప్పగించగా టిప్పర్లను పోలీస్ స్టేషన్ కు తరలించినట్టు ఎస్సై కృష్ణారెడ్డి బుధవారం తెలిపారు.అనుమతి లేకుండా మట్టిని తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

# కల్తీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు



బెజ్జంకి,సూర్యన్యూస్: కాలం చెల్లిన,కల్తీ విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఏఎస్ఐ శంకర్ రావు హెచ్చరించారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలోని విత్తనాలు,ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయాధికారి సంతోష్ తో కలిసి బుధవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువ ధరకు విత్తనాలు విక్రయిస్తే లైసెన్స్ రద్దు చేసి చర్యలు తీసుకుంటామన్నారు. దుకాణాల్లో కొనుగోలు చేసిన విత్తనాలకు సంబంధించిన రశీదు తీసుకోవాలని రైతులకు సూచించారు.తాము తరచుగా దుకాణాలను తనిఖీ చేస్తామని, విత్తనాల ధరల పట్టిక,స్టాక్ వివరాలు తెలిసేలా పట్టిక బోర్డ్ ఉంచాలన్నారు.అనంతరం స్టాక్,డెలివరీ రిజిస్టర్లు,బిల్లు బుక్కులు పరిశీలించారు.ఏఈవో సాయి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# వల్లంపట్లలో హనుమాన్ శోభాయాత్ర



మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూరు మండలంలోని వల్లంపట్ల గ్రామంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని హనుమాన్ మాల దీక్ష దారులు ప్రధాన వీధిలో హనుమాన్ శోభయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరా హనుమాన్ దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని విగ్రహ ప్రతిమను అలంకరించి రథంపై పెట్టి ఊరేగింపుగా భజన కీర్తనలతో జైశ్రీరామ్ జై హనుమాన్ అంటూ పురవీధుల్లో శోభయాత్ర మహిళలు భక్తిశ్రద్ధలతో మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ అవార్డు గ్రహీతకు సన్మానం



బెజ్జంకి,సూర్యన్యూస్: మండల పరిధిలోని గుగ్గిళ్ల గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు సామాజిక కార్యకర్త సివిల్స్ మార్గ నిర్దేశకులు,నా గమ్యం ఐఏఎస్ పుస్తక రచయిత నారోజు శంకరాచారి ఇటీవలే హైదరాబాదులో నాలెడ్జ్ సెంటర్ వారి ఆధ్వర్యంలో విశ్వకర్మ లెజెండరీ జాతీయ అవార్డు అందుకున్నారు.ఈ సందర్భంగా బుధవారం పలువురు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ జాతీయ అవార్డు గ్రహీత నారోజు శంకరాచారిని అభినందించి శాలువాతో ఘనంగా సత్కరించారు.మాజీ సర్పంచులు విశ్వోజు నాగభూషణం,కొంకటి ఆగయ్య,గ్రామస్తులు సత్యనారాయణ,సారయ్య, సురేష్,శంకర్,రాజయ్య, ఈశ్వరయ్య,లింగస్వామి, మల్లేష్, నరసింహాచారి, రమేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.